ప్రాణప్రదమైన అవ్యక్తమూర్త తల్లితండ్రి బాప్‌దాదాకు అతి గారాల పిల్లలు, సదా బాప్‌దాదా ప్రేమలో ఇమిడిపోయే దేశవిదేశాలలో ఉన్న సర్వ బ్రాహ్మణకులభూషణులైన సోదరసోదరీలు,

ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన స్మృతిని స్వీకరించండి.

తర్వాత సమాచారము - మీరందరూ ఈరోజు విశేషంగా బాప్‌దాదాను ఆహ్వానించడానికి తమ తమ స్థానాలలో ఛాత్రకులై సాకారంలో అవ్యక్త మిలనం జరుపుకునే ఆశతో కూర్చుని ఉండవచ్చు. కానీ డ్రామాలోని విధి, బాప్‌దాదా సమయానుసారంగా పిల్లలైన మన స్థితిని అచలంగా నిశ్చలంగా చేసుకోమని, అవ్యక్త వతనవాసులై అవ్యక్త రూపంలో మిలనము చేసుకోమని విశేషమైన సూచనను ఇస్తున్నారు. అదే విధంగా ఈరోజు మనమందరమూ అనుభూతి చేస్తున్నాము. దాదీ గుల్జార్‌గారి ఆరోగ్యం మంచిగా ఉన్నప్పటికీ చాలా బలహీనంగా ఉన్నారు, అయినా కానీ ఎంతో ధైర్యంతో సభలోకి వచ్చారు, బాప్‌దాదాను ఆహ్వానించే పాటను పెట్టారు, కానీ కొద్ది సమయంలోనే దాదీగారికి ఆ ఆల్‌మైటీను తమలో ధారణ చేసుకోవడం కష్టంగా అనిపించింది, కనుక దాదీగారిని స్టేజీ మీదనుండి గదిలోకి తీసుకువెళ్ళారు. అప్పుడు మనమందరమూ బాప్‌దాదా అవతరించిన పాత వీడియోను చూసాము. ఇదంతా డైరెక్టుగా చూస్తూ, వింటూ ఉన్నవారందరికీ తెలుసు. దాదీలు మరియు ముఖ్యమైన సోదరులు స్టేజీపైన యోగం చేయిస్తూ ఉన్నారు. గుజరాత్‌వారి సేవా టర్న్, దేశవిదేశాల నుండి షుమారుగా 20-21వేలమంది సోదరసోదరీలు శాంతివనానికి చేరుకున్నారు. రెండు హాళ్ళు నిండిపోయాయి. అందరూ ఎంతో ఏకాగ్రచిత్తంతో, శక్తిశాలి వాతావరణంలో బాప్‌దాదా యొక్క అవ్యక్త మహావాక్యాల పాత వీడియో చూస్తున్నారు. కొద్ది సమయం తర్వాత దాదీగారు సభలోకి వస్తున్నారన్న సందేశం వచ్చింది. దాదీగారు తిరిగి సభలోకి వచ్చిన సంతోషంలో సభ అంతా చప్పట్లతో మారుమ్రోగిపోయింది. అందరూ సంతోషంతో నాట్యం చేస్తున్నారు. తర్వాత దాదీగారు బాబాకు భోగ్ స్వీకరింపజేసారు, బాప్‌దాదా సభలోకి విచ్చేసారు, ఎంతో ప్రేమతో చేయి ఊపుతూ అందరికీ వరదానీ దృష్టిని ఇచ్చారు. ఆ తర్వాత ఈ మహావాక్యాలను ఉచ్ఛరించారు:

**“సదా సంతోషంగా ఉండే అదృష్టవంతులైన పిల్లలకు చాలా-చాలా-చాలా-చాలా ప్రియస్మృతులు. సదా సంతోషంగా ఉండండి మరియు చాలా సంతోషాలను పంచండి. ఒక్కొక్కరికి బాప్‌దాదా విశేషమైన ప్రేమను ఇస్తున్నారు. సర్వులకు ప్రియులుగా దేహభానము నుండి అతీతులుగా అయ్యి బాబాను తమ హృదయంలో ఇముడ్చుకుని ప్రతి అడుగును వేయండి. దేశం కావచ్చు, విదేశం కావచ్చు అందరికీ, పిల్లలు ఒక్కొక్కరికీ బాప్‌దాదా ప్రియస్మృతులు అందగలవు. అందరితోపాటు గుజరాత్ నివాసులకు కూడా విశ్వంలోని సర్వాత్మలతో కలిపి ప్రియస్మృతులు.”**